PITHAPUR RAJAH'S GOVERNMENT COLLEGE
An outcome based, NAAC accredited, green autonomous institution
4th Cycle NAAC accreditation grade: B++
Affiliated to Adikavi Nannaya University
Opp. Mc Laurin School, Raja Ram Mohan Roy Road, Kakinada 533001, Andhra Pradesh, India
E-mail: kakinada.jkc@gmail.com, Tel: 0884-2379480

# HEALTH CLUB

# WORLD AIDS DAY RALLY

## IN ASSOCIATION WITH

## DM & HO

## 1-12-2025

No. of students participated: 180

No of staff benefitted: 15

# PITHAPUR RAJAH'S GOVERNMENT COLLEGE
An outcome based, NAAC accredited, green autonomous institution
4th Cycle NAAC accreditation grade: B++
Affiliated to Adikavi Nannaya University
Opp. Mc Laurin School, Raja Ram Mohan Roy Road, Kakinada 533001, Andhra Pradesh, India
E-mail: kakinada.jkc@gmail.com, Tel: 0884-2379480





vivo Y400 Pro 5G

26mm f/1.79 1/100s ISO86
12/01/2025, 10:19




vivo Y400 Pro 5G

26mm f/1.79 1/199s ISO72
12/01/2025, 10:30



vivo Y400 Pro 5G

26mm f/1.79 1/108s ISO72
12/01/2025, 10:23




vivo Y400 Pro 5G

26mm f/1.79 1/534s ISO72
12/01/2025, 10:40




vivo Y400 Pro 5G

26mm f/1.79 1/323s ISO72
12/01/2025, 10:41




vivo Y400 Pro 5G

26mm f/1.79 1/116s ISO72
12/01/2025, 10:17

# అవగాహన, ఆచరణలే రక్ష




**ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎంహెచ్ఓ నరసింహ నాయక్**

కాకినాడ క్రైం: ఎయిడ్స్ వ్యాప్తిని నివారించేందుకు అవగాహన, ఆచరణలే రక్ష అని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్ఓ) జె.నరసింహ నాయక్ అన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అనుబంధ ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆధ్వర్యాన ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినాన్ని సోమవారం నిర్వహించారు. కార్యాలయ ఆవరణలో బెలూన్లు ఎగరవేశారు. అనంతరం పెద్ద సంఖ్యలో విద్యార్థులతో ఎయిడ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. బాలాజీ చెరువు సెంటర్ వద్ద మానవహారంగా ఏర్పడి ఎయిడ్స్ అవగాహన నినాదాలు చేశారు. అనంతరం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో డీఎంహెచ్ఓ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ మనీష, రెడ్‌క్రాస్ రాష్ట్ర చైర్మన్ వైడీ రామారావు మాట్లాడుతూ, ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన విస్తృతమవుతున్న కొద్దీ కేసులు తగ్గుతాయని అన్నారు. హెచ్ఐవీ బారిన పడిన బాలలతో అధికారులు సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో డీఎల్ఓ డాక్టర్ చలమయ్య, డీసీహెచ్ఎస్ మహేష్, రంగరాయ వైద్య కళాశాల మైక్రోబయాలజీ విభాగాధిపతి ప్రసన్న కుమార్, జీజీహెచ్ సీఎస్ ఆర్ఎంవో కోమల తదితరులు పాల్గొన్నారు.

# PITHAPUR RAJAH'S GOVERNMENT COLLEGE
An outcome based, NAAC accredited, green autonomous institution
4th Cycle NAAC accreditation grade: B++
Affiliated to Adikavi Nannaya University
Opp. Mc Laurin School, Raja Ram Mohan Roy Road, Kakinada 533001, Andhra Pradesh, India
E-mail: kakinada.jkc@gmail.com, Tel: 0884-2379480


# హెచ్ఐవీ బాధితుల్లో ఆత్మస్థైర్యం నింపాలి




ర్యాలీ ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో నాయక్ జెండా



ప్రతిజ్ఞ చేస్తున్న డీఎంహెచ్‌వో నాయక్, ట్రైనీ కలెక్టర్ మనీషా

» జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జె.నరసింహనాయక్

జీజీహెచ్(కాకినాడ), డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): హెచ్ఐవీ బాధితులకు అండగా నిలవడం ద్వారా వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపవచ్చని జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జె.నరసింహనాయక్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్యఆరోగ్యశాఖ, ఎయిడ్స్ నియంత్రణ మండలి సంయుక్తంగా సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. కాకినాడ డీఎంహెచ్‌వో కార్యాలయం నుంచి ర్యాలీని డీఎంహెచ్‌వో డాక్టర్ నాయక్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ బాలాజీచెరువు సెంటర్ వరకు కొనసాగింది.

## పోషకాహార కిట్ల అందజేత

అనంతరం కలెక్టరేట్ విధానగౌతమి హాల్లో హెచ్ఐవీ బాధిత బాలబాలికలతో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ట్రైనీ కలెక్టర్ మనీషా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె బాధిత చిన్నారులకు పోషకాహార కిట్లను అందజేశారు. జిల్లాలో ఎయిడ్స్ నియంత్రణ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగస్తులకు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎయిడ్స్‌పట్ల పూర్తి అవగాహన పొందడం ద్వారా ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తిని నిరోధించడమే కాకుండా ఈ మహమ్మారి బారిన పడకుండా కాపాడుకోవచ్చన్నారు. ఎయిడ్స్ వ్యాధి నివారణ, అవగాహనకు ప్రభుత్వం వివిధ స్వచ్ఛంద సంస్థ ద్వారా వివిధ చర్యలు చేపడుతున్నాయన్నారు. బాధిత పిల్లలు తమ జీవనశైలిని మార్పు చేసుకోవడం ద్వారా సాధారణ వ్యక్తులుగా జీవించవచ్చన్నారు. రెడ్‌క్రాస్ చైర్మన్ వైడీ రామారావు మాట్లాడుతూ వ్యాధి బారిన పడిన చిన్నారులతో కలిసి సహపంక్తి భోజనం చేయడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందన్నారు. ఎయిడ్స్ ప్రభావిత బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కేక్ కట్ చేసిన ట్రైనీ కలెక్టర్

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం నాడే ట్రైనీ కలెక్టర్ మనీషా పుట్టినరోజు కావడంతో బాధిత పిల్లలతో కలిసి ఆమె కేక్ కట్ చేశారు. అనంతరం జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి ఏర్పాటు చేసిన సహపంక్తి భోజనం కార్యక్రమంలో అధికారుల, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో, విద్యార్థులతో ఆమె భోజనం చేస్తూ ముచ్చటించారు. ఆత్మస్థైర్యంతో చదువు కొనసాగించాలని వారిలో భరోసా నింపారు. కార్యక్రమంలో ఎయిడ్స్ నియంత్రణాధికారి డాక్టర్ ఎస్.చలమయ్య, డీసీహెచ్ఎస్ డాక్టర్ మహేష్, ఆర్ఎంసీ మైక్రోబయాలజీ హెచ్‌వోడీ డాక్టర్ పీవీ ప్రసన్నకుమార్, జీజీహెచ్ సీఎస్ఆర్ఎంవో డాక్టర్ కోమల, ఆర్ఎంసీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శశి, ఓఎన్‌జీసీ కాకినాడ ప్రతినిధి సునీల్, కాకినాడ ఐఎంఏ సెక్రటరీ డాక్టర్ చిట్ల కిరణ్, దిశ ప్రోగ్రామ్ మేనేజర్ పి.బాలాజీ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి అధికారులు పాల్గొన్నారు.